అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుల నిరసన

ధర్మారం,మార్చి 19: బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ ప్రతినిధి సల్వాజీ మాధవరావుపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం ధర్మారంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. పెద్దపల్లి సీఐ ఆర్ కృష్ణ, ఎస్ఐ టీ సత్యనారాయణ పర్యవేక్షించారు.కార్యక్రమంలో ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ నంది మేడారం, చందోళి పీఏసీఎస్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, మాధవరావు, గొల్లపల్లి జడ్పీటీసీ జలేందర్, నాయకులు సింహాచలం జగన్, మహేశ్, మల్లారెడ్డి, రాం చందర్ గౌడ్, మూగల సత్యం, పాకాల రాజయ్య, గుజ్జేటి కనకలక్ష్మీ,దేవి నళినీకాంత్, దేవి వంశీకృష్ణ, అజ్మీరా మల్లేశం, భారత స్వామి, దొనికెని తిరుపతి, నాడెం శ్రీనివాస్, దేవి రేణుక, మోకెనపల్లి రాజమ్మ, కాంపల్లి అపర్ణ, మార్క సంధ్య, మౌనిక, వనిత, మమత, వనిత, గౌరి ఎల్లయ్య,దాసరి స్వామి, బొంగాని తిరుపతి,గాండ్ల నర్సయ్య పాల్గొన్నారు.

'ప్రభుత్వ విప్‌కు ఎలాంటి సంబంధం లేదు'

ధర్మారం,మార్చి19: సోషల్ మీడియా ప్రతినిధి సల్వాజీ మాధవరావుపై జరిగిన దాడికి ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఆ పార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. మాధవరావు తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొంత కాలం నుంచి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో పాటు తమ పార్టీ కార్యకర్త సోగాల తిరుపతిపై దాడి చేశాడని ఆరోపించారు. కాగా పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి రోడ్డుపై నిరసన చేపట్టిన బీఆర్ఎస్ నాయకులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని వెల్లడించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి,నాయకులు కొడారి హన్మయ్య, పాలకుర్తి రాజేశం, కొత్త నర్సింహం,దేవి జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

రామగిరి, మార్చి 19: సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్యా భివృద్ధి కోర్సుల్లో ఇచ్చే ఉచిత శిక్షణ దరఖాస్తు గడువు ఈనెల 30 వరకు పొడిగించినట్లు ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు సుధాకర్ రావు, వెంకటేశ్వర్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రీజనల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్ ప్రైన్యూనర్‌షిప్, తెలంగాణ స్టేట్ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్ ప్రైన్యూనర్‌షిప్ సహకారంతో మొత్తం 38 వృత్తి కోర్సులలో శిక్షణ ఉంటుందని వివరించారు. ఇందులో కాస్మోటాలజీ, డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నిషియన్, సెల్ టెక్నీషియన్, టూవీలర్ మెకానిక్, ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డీటీపీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సుల తోపాటు మొత్తం 38 కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 18 నుంచి 42 ఏళ్లలోపు నిరుద్యోగ యువతీ, యువ కులు సమీప ఎంవీటీసీ కార్యాలయాల్లో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.

జాతీయ రహదారికి భూ సర్వే పూర్తి చేయాలి

కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, మార్చి19: వరంగల్ -మంచిర్యాల మధ్య ఫోర్ లేన్ గ్రీన్ ఫీల్డ్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి గాను భూసేకరణకు సర్వే నిర్వహించి శనివారంలోగా నివేదికలు అందజేయాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశించారు. మంచిర్యాల-వరంగల్ జాతీయ రహదారి భూ సేకరణ సర్వే ప్రతిపాదనల రూపకల్పనపై జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. వరంగల్-మంచిర్యాల మధ్య ఫోన్‌లేన గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి కోసం పెద్దపల్లి జిల్లాలోని మంథని, రామగిరి, ముత్తారం మండలాల్లో అవసరమైన భూ సేకరణ చేపట్టేందుకు సర్వే చేసి ప్రతిపాదనలను తయారు చేయాలని సూచించారు. జాతీయ రహదారి నిర్మాణంతో రోడ్లు, భవనాల శాఖ, అటవీ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ ఇంట్రా, ఉద్యానవన శాఖ పరిధిలో కలిగే నష్టాలకు, వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలు, సేకరించాల్సిన భూమి , రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారం, తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులు సంపూర్ణ నివేదిక రూపొందించాలని ఆదేశించారు. భూ సేకరణ సర్వేను అధికారులు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని, చట్టం ప్రకారం రైతులకు తప్పనిసరిగా పరిహారం అందుతుందన్నారు. ప్రభుత్వం ప్రకటించే పరిహారంపై రైతులకు సంతృప్తి కలగని నేపథ్యంలో వారు అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉంటుందని వెల్లడించారు. రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పిస్తూ సర్వే ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలన్నారు. సమావేశంలో మంథని ఆర్డీవో హనుమా నాయక్, డీఎఫ్‌వో శివయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

రంజాన్‌కు ఏర్పాట్లు చేయాలి..

రంజాన్ సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. రంజాన్ నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మసీదుల వద్ద పారిశుధ్యం పాటించాలని, మసీదులకు వెళ్లే రోడ్ల మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. మసీదు చుట్టు పక్కల వీధిలైట్లు, హైమాస్ లైట్లు వెలగాలని, ఇఫ్తార్ నేపథ్యంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. రంజాన్ పర్వదినం రోజున ఈద్గా, మసీదుల వద్ద చెత్త తొలగించేలా ఏర్పాట్లు చేయాలని, వర్షాల నేపథ్యంలో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక బృందాలను సిద్ధం చేయాలని మున్సిపల్, పంచాయతీ శాఖలను ఆదేశించారు. పటిష్ట బందోబస్తుతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఇసుక లారీల పట్టివేత

కాల్వశ్రీరాంపూర్, మార్చి19: మండలంలోని పెద్దరాత్‌పల్లి నుంచి ఎలాంటి అనుమతి లేకుండా తరలిస్తున్న మూడు ఇసుక లారీలను పట్టుకున్నట్లు ఎస్ఐ ఓంకార్ యాదవ్ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో కొద్ది రోజులుగా గుట్టు చప్పుడు కాకుండా ఇసుక రవాణా సాగుతున్నది. ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలించి ఓ చోట డంప్ చేస్తున్నారు. రాత్రి సమయాల్లో గుట్టు చప్పుడు కాకుండా లారీల్లో హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. దృష్టి సారించిన పోలీసులు మూడు ఇసుక లారీలను పట్టుకొని ఠాణాకు తరలించారు. లారీలను సీజ్ చేసి, మైనింగ్ అధికారులకు అప్పగించారు. ట్రాక్టర్ డ్రైవ ర్లు, యజమానులను బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎల్లమ్మ ఉత్సవాలు ప్రారంభం

జూలపల్లి, మార్చి 19 : జూలపల్లిలోని కుర్మపల్లెలో గుంటి వంశస్తులు ఆధ్వర్యంలో ఎల్లమ్మతల్లి కల్యాణోత్సవాలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జోగు ఎల్లమ్మ జోగో-మావురాల ఎల్లమ్మకి జోగో అంటూ లంద వద్దకు శోభాయాత్రగా తరలి వెళ్లారు. పుట్ట బంగారం తీసుకువచ్చారు. పాముల పుట్ట, మేకలు, గొర్రెల మందకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుంటి ఐలయ్య, ఉపాధ్యక్షుడు గుంటి శంకర్, కోశాధికారి గుంటి రాజమల్లు, కార్యవర్గ సభ్యులు గుంటి బీరయ్య, గుంటి అశోక్, గుంటి వీరేశం, నాయకులు గుంటి పోశాలు, గుంటి ఐలయ్య పాల్గొన్నారు.

వేడుకలో పాల్గొన్న మహిళలు

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

గోదావరిఖని, మార్చి 19: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం బంగ్లాస్ ఏరియా ఇల్లందు క్లబ్‌లో వేడుకలు నిర్వహించారు. ఆర్జీ-1 లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు చింతల లక్ష్మీ శ్రీనివాస్ కేక్ కట్ చేశారు. వివిధ రాష్ట్రాల భిన్న సంస్కృతీ సంప్రదాయాలు, వ్యవహార శైలిలో మహిళలు తమ వేషధారణతో ప్రదర్శనలు ఇచ్చి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ చిలక లక్ష్మీ, సభ్యులు రమ, తార, కవిత, కల్యాణి, హేమలత, శ్రీవాణి, ఇతర ఏరియాల జీఎంల భార్యలు మాలతి, పద్మ, ప్రియదర్శిని మహిళలు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారులకు రిలీవింగ్ ఉత్తర్వులు

గోదావరిఖని, మార్చి 19: సింగరేణి ఆర్జీ-1లో విధులు నిర్వహించిన ఏజీఎం నాగేశ్వరరావు, సేఫ్టీ అధికారి సత్యనారాయణ, డీజీఎం మదన్‌మోహన్ తోపాటు పలువురు అధికారులు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం జీఎం చింతల శ్రీనివాస్ సన్మానించి రిలీవింగ్ ఉత్తర్వులు అందజేశారు. అనంతరం వారిని అన్ని డిపార్ట్‌మెంట్ల అధికారులు సన్మానించారు. ఎస్‌వోటు జీఎం రామ్మోహన్, ఏజెంట్ బానోతు సైదులు, ఏజీఎం శివనారాయణ, ఇంజినీరు రామ్మూర్తి, ఏజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, రాజం, ధనలక్ష్మీ, శ్రవణ్‌కుమార్, వసంత్‌కుమార్ పాల్గొన్నారు.

లారీ యాజమానుల సమావేశం

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 19: రామగుండం ఏరియా లారీ యాజమానుల సంక్షేమ సంఘం సమావేశం మంగళవారం గోదావరిఖనిలో జరిగింది. ఈ సమావేశానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లోడింగ్ సమస్యపై జరిగిన చర్చలో అధైర్య పడవద్దని అండగా నేను ఉన్నాను అని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పూర్తిస్థాయిలో పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అలాగే నిరుపేద లారీ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇక్కడ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు కందూరి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

జూలపల్లి, మార్చి 19 : 'లయన్స్ క్లబ్ ఆఫ్ శాతకర్ణి' ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. నేత్ర వైద్య నిపుణుడు ప్రభాకర్ పలువురికి పరీక్షలు చేసి 8 మందిని కంటి ఆపరేషన్‌కు సిఫారసు చేశారు. వీరికి రేకుర్తి కంటి దవాఖానలో ఆపరేషన్లు చేయిస్తామని నిర్వాహకులు లిపారు. కైలాస నరేశ్, శ్రీలత పెండ్లి రోజు పురస్కరించుకొని శ్రీ రావుల మల్లికార్జునస్వామి ఆలయ ఆవరణలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, ఎస్ఐ శ్రీధర్, ఏఎంసీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్, మీ కోసం ఫౌండేషన్ అధ్యక్షుడు కోడూరి మహేశ్, మల్లెత్తుల లక్ష్మణ్, గుంటి కుమారస్వామి, కటికెనపెల్లి రవికుమార్, మేర్గు రమేశ్, కూసుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

సుల్తానాబాద్ రూరల్,మార్చి19: గర్రెపల్లిలో అల్ఫోర్స్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఏర్పాటు చేసిన శిబిరం మంగళవారం ముగిసింది. వలంటీర్ల వారం పాటు గ్రామంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. ముగింపు కార్యక్రమానికి అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ వీ రవీందర్‌రెడ్డి, సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు హాజరై మాట్లాడారు. విద్యార్థి దశలో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ప్రశాంత్, ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారులు ఎన్ రజిత, ఎన్ ఐలయ్య, ఉప ప్రధానోపాధ్యాయులు డీ శంకరయ్య, ఉపాధ్యాయులు వీ అంజనేయులు, వలంటీరు పాల్గొన్నారు.

శశిధర్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 19 : మందమర్రి ఏరియా స్టోర్స్‌లో నాలుగు రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో కర్రె రాజు అనే కార్మికుడు మృతికి కారకుడిని చేస్తూ ఇంజినీర్ శశిధర్‌పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని అధికారుల సంఘం ప్రతినిధులు ఆర్జీ-2 ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ప్రమాదంపై విచారణ చేపట్టకుండా, కనీసం నోటీసు ఇవ్వకుండా నేరుగా సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని అన్నారు. దీనిపై యాజమాన్యం పునరాలోచన చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్జీ-2 ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సుంకరి మధుసూధన్, ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, సుగుణాకర్, జనార్దన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★KNR సుభాష్‌నగర్‌లోని పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (డిగ్రీ & కంప్యూటర్ నాలెడ్జ్), ఫార్మాసిస్ట్, డిఫార్మసీ/బీఫార్మసీ, నర్సింగ్ స్టాఫ్ (ANM/GNM) కావలెను. స్వయంగా సంప్రదించగలరు.
NTK-317415

NAME CHANGE

★Chinthakidi Srinivas, S/o. Shankaraiah H.No. 3-5-38, Shanthinagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. T.S. my Name was changed as CHINTHAKINDI SRINIVAS.
NTK-317499

CHANGE OF NAME

★I, SAMBHODHAN HANUMANTRAJ RAJAIAH, S/o. Rajaiah Bondaiah, R/o. 9-4-275/4/B/A/1, Srinagar Cly., Karimnagar, TS. Hence forth shall be known as SAMBHODHAN HANUMANTRAJ, S/o. Sambhodhan Rajaiah.
NT-328426

★I, SABERA, D/o. Shaik Hussain, R/o. 2-212, Anantharam , Jagityal, TS. Changed My Name as SYED SABERA BEGAM, W/o. Syed Alim Pasha.
NT-328426

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

జేఎన్‌టీయూ కళాశాలకు సింగరేణి సహకారం

- ఆర్జీ-3 జీఎం ఎన్ సుధాకర్ రావు హామీ
- అట్టహాసంగా బీ జోన్ స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జీఎం సుధాకర్‌రావు, అధికారులు

రామగిరి, మార్చి 19: సామాజిక బాధ్యతలో భాగంగా మంథని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలకు సింగరేణి సహాయ, సహకారాలు భవిష్యత్‌లోనూ కొనసాగుతాయని ఆర్జీ-3 జీఎం ఎన్ సుధాకర్‌రావు హామీ ఇచ్చారు. కళాశాలలో బీ జోన్ స్థాయి క్రికెట్ పోటీలకు ఆయన హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. క్రీడలతో శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. తాను సింగరేణి పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌గా ఉన్న సమయంలో క్రీడా మైదానంలో అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని, చివరి పీరియడ్‌ను పూర్తిగా క్రీడలకే కేటాయించానని, ప్రతి ఒక్కరిని క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించానని గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ చెరకు శ్రీధర్‌రెడ్డి క్రీడాకారులను అభినందించారు. దూర ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఈఈఈ అధిపతి దుర్గారావు, డీఈఈ సతీశ్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్, నర్సింహారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

హోరాహోరీగా క్రికెట్ పోటీలు

కాగా, కళాశాల ఆవరణలో జరుగుతున్న బీ జోన్ స్థాయి క్రికెట్ పోటీలు మొదటి రోజు హోరాహోరీగా జరిగాయి. మంథని జేఎన్టీయూ జట్టు రెండు మ్యాచ్‌లలో గెలుపొంది సెమీ ఫైనల్‌కు చేరుకుంది. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో జరుగుతున్న పోటీల్లో మొదటి మ్యాచ్‌లో మంథని, వరంగల్‌కు చెందిన బిట్స్ కళాశాలపై 34 పరుగుల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన మంథని జట్టు 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. కెప్టెన్ నాగకృష్ణ 67, మహంత్ 25పరుగులు చేయగా, మురళీ రెండు వికెట్లు తీశారు. బిట్స్ కళాశాల 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 107 పరుగులు మాత్రమే చేసింది. మరో మ్యాచ్‌లో బిట్స్ కళాశాల, పెద్దపల్లి మదర్ థెరిస్సా కళాశాలపై 3 వికెట్ల తేడాతో గెలిచింది. మదర్ థెరిస్సా జట్టు 77 పరుగులు చేగా బిట్స్ జట్టు 7 వికెట్లు కోల్పోయి 78 పరుగులు చేసింది. ఎం.ధీరజ్ 26, పవన్ 27 పరుగులు చేయగా విజయ్ 4 వికెట్లు తీశారు. బిట్స్‌కు చెందిన వరప్రసాద్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యారు. లీగ్ చివరి మ్యాచ్‌లో మంథని జట్టు మదర్ థెరిస్సాపై 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. మ్యాన్ ఆఫ్ దిమ్యాచ్‌గా అక్షయ్‌కుమార్ ఎంపికయ్యారు. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ మంథని జట్టు గెలిచి సెమి ఫైనల్‌కు చేరుకుంది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌లను ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఈఈఈ విభాగ అధిపతి దుర్గారావు, డీఈఈ సతీశ్, పీడీ కృష్ణారెడ్డి, సునీల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దాసరి

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

పెద్దపల్లిరూరల్, మార్చి 19: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగితే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, ట్రినిటీ విద్యాసంస్థల ఫౌండర్ దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాఘవాపూర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ట్రినిటీ పీజీ, డిగ్రీ విద్యార్థులకు 'యువ ఉత్సవ్' పేరిట వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. మనోహర్ రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజు వైస్ ప్రిన్సిపాల్ నీతారెడ్డి,డాక్టర్ హరికాంత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో మూడు రోజుల జైలు

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి18: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన కంకణాల సంపత్‌రెడ్డికి మంగళవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేశ్ దుర్వ మూడు రోజుల జైలుశిక్ష విధించినట్లు రామగుండం ట్రాఫిక్ సీఐ పీ రాజేంద్రప్రసాద్ తెలి పారు. ఇటీవల మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన సంపత్‌రెడ్డిని మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా జైలుశిక్ష విధించారని సీఐ పేర్కొన్నారు.

రోడ్డు వెడల్పునకు సహకరించాలి

గోదావరిఖని, మార్చి 19: అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్డు వెడల్పులో సహకరిస్తున్న వ్యాపారులకు రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మీనగర్‌లో రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు. రోడ్డుపై దుకాణాలు పెట్టుకొని జీవిస్తున్న ప్రతి ఒక్కరికి తానున్నానని, ఏ ఒక్కరికీ నష్టం జరగనివ్వనని వారికి ధైర్యం చెప్పారు. రోడ్డు వెడల్పునకు సహకరించాలని కోరారు. కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

పోషణ పక్వాడా సంబురాలు

జ్యోతినగర్, మార్చి 19: ఐసీడీఎస్ ప్రాజెక్టు రామగుండం అర్బన్ అధికారి స్వరూపరాణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యూ పుష్పలత ఆధ్వర్యంలో ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడా సంబురాలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ కే సుజాత పౌష్టికాహారాన్ని ప్రదర్శించి, ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల హెచ్ఎం ఎం అనురాధ, ఉపాధ్యాయుడు ప్రశాంత్‌రెడ్డి, యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి, ఆయా పుష్ప ఉన్నారు.

అనుమతులు లేని మట్టిరోడ్డు తొలగింపు

ముత్తారం, మార్చి 19: ఓడేడ్‌లోని మానేరు వాగులో ఎలాంటి అనుమతులు లేకుండా వేసిన మట్టి రోడ్డును జిల్లా అధికారుల ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు, ఎంపీడీవో, ఇరిగేషన్, పోలీస్ శాఖ, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో మంగళవారం తొలగించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమిళ్లపల్లి, పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు శివారులోని మానేరు వాగులో అక్రమంగా వేసిన మట్టి రోడ్డును జేసీబీతో తొలగించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మానేరు వాగుపై వేసిన మట్టి రోడ్డును తొలగించినట్లు తెలిపారు. అక్రమంగా రోడ్డు వేసి వాహనాదారుల వద్ద డబ్బులు వసూలు చేయడం చట్ట విరుద్ధమన్నారు. ఇక్కడ ఎస్సై మధుసూదన్ రావు, ఆర్ఐ భవాని ప్రసాద్, ఎంపీవో వేణుమాధవ్, కార్యదర్శి స్వప్న, ఇరిగేషన్ ఏఈ రఫీ, పోలీస్ సిబ్బంది అశోక్, తాండ్ర రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సురేశ్, కారోబార్ ప్రభాకర్, రాజ్ కుమార్ ఉన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

గోదావరిఖని, మార్చి 19: సింగరేణి ఆర్జీ-1 ఆధ్వర్యంలో మంగళవారం మాతా రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డాక్టర్ విశ్వనాథ మహర్షి ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. అనారోగ్య సమస్యలు, చర్మ వ్యాధులు, మోకాళ్ల నొప్పులు, బీపీ, షుగర్, మలబద్ధకం, అజీర్ణం, పక్షవాతం తదితర సమస్యలకు సంబంధించి పరీక్షలు చేసి మందులు అందించారు.

సమష్టిగా ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 19 : సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సమష్టిగా పని చేసి సాధించాలని ఆర్జీ-3 ఏరియా జీఎం ఎన్ సుధాకర్ రావు అన్నారు. ఆర్జీ-3 ఏరియా లక్ష్య సాధనకుగాను మంగళవారం ఓసీపీ-1లో ప్రొడక్షన్ డే నిర్వహించగా జీఎం కార్మికులను కలుసుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. డివిజన్ ఉత్పత్తిలో ఓసీపీ-1 కీలకమని గుర్తు చేశారు. వార్షిక లక్ష్య సాధనకు మరో 11రోజుల గడువు మాత్రమే ఉందని అతి తక్కువ సమయంలో ప్రణాళిక బద్ధంగా రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ఉద్యోగులకు మధ్యాహ్న భోజన ప్యాకెట్లను అందజేశారు. ఆయన వెంట ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ, యూనియన్ ప్రతినిధులు డీటీ రావు, గడ్డం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జోసెఫ్‌లో గ్రాడ్యుయేషన్‌డే

జ్యోతినగర్(రామగుండం), మార్చి 19: విశ్వభారతి విద్యాసంస్థల్లో భాగమైన రామగుండంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఇక్కడ మున్సిపల్ కార్పొరేటర్ ఫాతిమా సలీంబేగ్, విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, పాఠశాల హెచ్ఎం జోసఫ్, ప్ర